ప్రజాశక్తి
గురువారం 18 జనవరి 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

రబీలో తగ్గిన మినుము సాగు

- గతేడాదికన్నా 48 వేల ఎకరాలు తగ్గుదల
- సాగు ఆలస్యంతో దిగుబడులపైనా ప్రభావం
- కౌలు రైతుల ఆదాయాల్లో కోత

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

2023-24 రబీ సీజన్‌లో మినుము సాగు భారీగా తగ్గింది. కృష్ణాజిల్లాలో గతేడాదికన్నా సాగులో 48,103 ఎకరాల విస్తీర్ణంలో సాగు తగ్గింది. తుపాను కారణంగా సాగు అలస్యం అవ్వడంతో దిగుబడులు తగ్గుతాయని రైతులు, తమకు వచ్చే ఆదాయాల్లో భారీగా కోత పడుతుందని, అప్పులు తప్పవని కౌలు రైతులు వాపోతున్నారు.

ఖరీఫ్ వరి మాగాణుల్లో రెండో పంటగా రబీలో అత్యధిక విస్తీర్ణంలో మినుము సాగు చేస్తారు. గత సీజన్‌లో 2,67,643 ఎకరాలు మినుము సాగు జరిగింది. ఈ సీజన్‌లో 2, 29, 540 ఎకరాల్లో మాత్రమే సాగు జరిగింది. గతేడాదితో పోల్చితే ఏకంగా 48, 103 ఎకరాల్లో సాగు తగ్గిపోయింది. సాధారణంగా నవంబర్ నెలాఖరుకు, డిసెంబర్ మొదటి వారంలోపు వరి మాగాణుల్లో చేపట్టిన మినుములు సాగులో దిగుబడులు ఎక్కువగా వస్తాయి. ఆరుతడికి అవకాశం లేనిభూముల్లో భూమిలోని తేమ, జనవరి, ఫిబ్రవరి నెలల్లో కురిసే మంచుపై ఆధారపడే మినుము దిగుబడులు ఉంటాయి. 80 రోజుల నుంచి 95 రోజుల కాల పరిమితి కలిగిన ఈ పంట దిగుబడులు మార్చి నెలలో ఎండలు ముదరక ముందే చేతికి రావడానికి వీలుగా రైతులు నవంబర్ రెండో వారం నుంచి డిసెంబర్ మొదటివారంలోపు మినుము విత్తనాలను మాగాణి చేలల్లో చల్లుతారు. ఈ ఏడాది డిసెంబర్ 5, 6 తేదీల వరకు మిచాంగ్ తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో మినుము పంట సాగులో ఆలస్యం అయింది. డిసెంబర్ 15 తేదీల్లో సాగు మొదలైంది. సాధారణంగా ఎకరాకు నాలుగు క్వింటాళ్ల నుంచి ఏడు క్వింటాళ్ల వరకు దిగుబడులు రావాల్సి ఉండగా ఈ ఏడాది మూడు (మిగతా 6లో)

బహిరంగ సభ ప్రాంగణం

నేడు గుడివాడలో 'రా... కదలి రా'

- హాజరుకానున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు
- మల్లాయిపాలెం సమీపంలో ఏర్పాట్లు పూర్తి

వార్త 6లో

ఇచ్చిన మాట నిలబెట్టుకోండి...

నందిగామ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

37వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

సిఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం నందిగామలో ధర్నా నిర్వహించారు. పలుచోట్ల మద్దతుగా సంతకాలు సేకరించారు.

... పూర్తి వార్తలు లోపలి పేజీల్లో

తిరుగు ప్రయాణం

కీసర, చిల్లకల్లు వద్ద వాహనాల రద్దీ

ప్రజాశక్తి-కంచికచర్ల: జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మళ్లీ పెరిగింది. సంక్రాంతికి వెళ్లిన ప్రయాణికులు తిరుగు ప్రయాణం కావడంతో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు జరుపుకున్న కోస్తా జిల్లాల వాసులు సొంతూళ్ల నుంచి తిరిగి హైదరాబాద్ బయల్దేరిన ప్రయాణికులతో జాతీయ రహదారి కిటకిటలాడింది. బుధవారం ఉదయం నుంచే వాహనాలు బారులు తీరాయి. టోల్‌గేట్ల వద్ద విజయవాడ వైపు నుంచి వచ్చే వాహనాల కోసం ఎక్కువ టోల్‌గేట్లు ఓపెన్ చేసినా రద్దీ మాత్రం ఆగలేదు. కనుమ రోజు బయల్దేరకూడదని భావించిన ప్రయాణికులు బుధవారం ఒక్కసారిగా తిరుగు ప్రయాణం కావడంతో (మిగతా 6లో)

కీసర టోల్‌గేట్ వద్ద వాహనాల రద్దీ

గణతంత్ర వేడుకలకు సంసిద్ధం కావాలి

కృష్ణాజిల్లా జెసి గీతాంజలి శర్మ

వార్త 3లో

చిలుకూరు వారి గూడెం పాఠశాలలో గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - మైలవరం శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూరు వారి గూడెం పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఆ పాఠశాలలో జరిగింది. 1995-96 సంవత్సరంలో చదివి ఇతర దేశాల్లో స్థిరపడిన వారు సంతోషంగా కలుసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోరాదన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు పిఎసిఎస్ అధ్యక్షులు చిలుకూరి రామిరెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బేగ్

చంద్రబాబు సభను జయప్రదం చేయాలి : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా జిల్లా గుడి వాడలో ఈ నెల 18న జరగబోయే టిడిపి రా కదలిరా చంద్ర బాబు బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని పశ్చిమ టిడిపి నాయకులు ఎంఎస్.బేగ్ పిలుపునిచ్చారు. బుధవారం పశ్చిమ టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లా డుతూ ఏదైతే వైసిపి ప్రభు త్వం సాగిస్తున్న అక్రమ పాలనని తరిమి కొట్టాలి అనే లక్ష్యంతో చంద్ర బాబు పిలుపు నిచ్చిన నినాదం రా, కదిలిరా అనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే దిశగా ఏర్పాటు చేస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి వివిధ డివిజన్‌ల అధ్యక్షులు పిళ్ళా సుదర్శన్, భోగవల్లి నాగబాబు, శివశర్మ, ఆళ్ల మోహన్‌రావు, కొప్పుల గంగాధర్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జులు బెవర సాయి సుధాకర్, నందం భవాని ప్రసాద్, బూర కనకరావు, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండలంలోని చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2 రోజుల పంచాయతీల అభివద్ధి ప్రణాళికల శిక్షణా తరగతులు మొదటి రోజు బుధవారం మండల పరిషత్ పరిపాలనాధికారి బి.రాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందికి విస్తరణాధికారి బి.సాంబశివరావు మాస్టర్ ట్రైనర్ పెంటి శ్రీనివాస్, హెల్త్ సూపర్ వైజర్ వెంకటరావు ఉన్నారు. పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యకరమైన గ్రామం, బాలల స్నేహ పూర్వక వాతావరణం, సమృద్ధిగా నీరు, పరిశుభ్రత, హరిత గ్రామాలుగా ఉండాలని కృషి చేయాలని శిక్షణా తరగతుల్లో సూచించారు.

శిక్షణా తరగతులకు హాజరైన సిబ్బంది

'ముత్తూట్' ద్వారా గృహ రుణాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : బంగారు నగల తాకట్టుపై రుణాలు అందజేసే ముత్తూట్ ఫిన్‌కార్ట్ లిమిటెడ్ సంస్థ, ఇప్పుడు గోల్డ్ లోన్ మాత్రమే కాకుండా చిన్న తరహా వ్యాపార రుణాలు, ద్విచక్ర వాహన రుణాలు, గహ రుణాలు, ఆస్తి తనకా రుణాలు (మార్ట్ గేజ్ లోన్) కూడా అందిస్తుందని రీజనల్ మేనేజర్ బాలచౌడ రెడ్డి అన్నారు. అన్ని రకాల బీమా, మనీ ట్రాన్స్‌ఫర్ సేవలు అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా గత దీపావళి సందర్భంగా నిర్వహించిన పండుగ బడా ధమాకాలో లక్కీ డ్రాలో, కంచికచర్ల బ్రాంచ్‌కి చెందిన కస్టమర్ సూర్యదేవర రాముకి ఎల్‌జి డబల్ డోర్ ఫ్రిజ్ బుధవారం స్థానిక బ్రాంచిలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ రజిని కుమార్, మార్కెటింగ్ మేనేజర్ కృష్ణపవన్, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాతా దారుడికి బహుమతి అందజేస్తున్న సిబ్బంది

ఊర్మిళానగర్‌లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని 43వ డివిజన్ ఊర్మిళానగర్ పార్కు సెంటర్ వద్ద టిడిపి నాయకుడు మోరబోయిన రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర జిల్లా ఇన్‌ఛార్జ్ బుద్ద వెంకన్న, నాగుల్ మీరా, బొమ్మసాని సుబ్బారావు నేతృత్వంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఆర్గనైజర్ సెక్రెటరీ ముమ్మా విజయ పాల్గొన ముగ్గుల పోటీలను పర్యవేక్షించి, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు చెన్నుపాటి ఉషారాణి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మోరబోయిన రాంబాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ నేపథ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా తమ నైపుణ్యతను వెలికితీసేందుకు మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనటం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగ్గులను పరిశీలిస్తున్న ఉషారాణి, మోరబోయిన రాంబాబు

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఈ నెల 19న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఎస్‌సి నేతలు పిలుపునిచ్చారు. జగ్గయ్యపేట పట్టణం పార్టీ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏర్పాటు చేయటం భారత దేశంలోనే ఒక్క చరిత్రగా నిలిచి పోతుందని అన్నారు. అంబెద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ప్రజాపాలన సాగిస్తున్నారుని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రవికుమార్, బూడిద నరసింహారావు, కన్నమాల శామ్యూల్, మాతంగి వెంకటేశ్వర్లు, తుమ్మల ప్రభాకర్, కొత్తపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వైసిపితోనే 'తూర్పు' అభివృద్ధి సాధ్యం : ఎంపి కేశినేని

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తూర్పు నియోజకవర్గం అభివృద్ధి వైసిపితోనే సాధ్యమని, దేవినేని అవినాష్ ఎంతో అభివృద్ధి చేశారని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నాని అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం ఆత్మీయ సమావేశం బుధవారం సాయంత్రం నగరంలోని ఎన్ఎసి కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేశినేని శ్రీనివాస్ నాని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తూర్పు నియోజకవర్గాన్ని అవినాష్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ సారి తూర్పులో దేవినేని అవినాష్ విజయం సాధిస్తారని అన్నారు. తండ్రి ఆశయం కోసం అవినాష్ కష్టపడుతున్నాడని అన్నారు. తూర్పు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈనెల 19వ తేదీన అంబేద్కర్ విగ్రహాన్ని జగన్‌మోహనరెడ్డి ఆవిష్కరించనున్నారని అన్నారు. తూర్పు నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. ఎవరెన్ని ప్రచారాలు చేసినా తూర్పు నియోజకవర్గం కార్యకర్తలు జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, కార్పొరేటర్లు, వైసీపీ నేత కడియాల బుచ్చిబాబు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతునన కేశినేని నాని

పంచాయతీ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జిపిడిపి)పై శిక్షణా తరగతులు నిర్వహి స్తున్నట్లు ఎంపిడిఒ రమేష్ బాబు తెలిపారు. గురువారం సర్పంచులకు ఎంపిటిసిలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో అత్యవసరమైన పనులు వాటి వివరాలు సమగ్ర ప్రణాళిక వాటి అమలుపై చర్చించి ఏ విధంగా ప్రణాళికలు చేయాలో ఈ శిక్షణలో వివరిస్తామని తెలిపారు. బుధవారం ఇబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.



గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - భవానీపురం : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... చెరువు లక్ష్మీనారాయణ శాస్త్రి (75) భార్య సుజాతతో కలిసి భవానీపురం గాంధీ బొమ్మల రోడ్డులో అద్దెకు ఉంటున్నారు. ఈ నెల 16వ తేదీ రాత్రి మందుల షాపునకు వె ళ్లి తిరిగి వస్తుండగా బ్యాంకు సెంటర్‌లో స్వాతి వైపు నుండి వస్తున్న వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్రగాయాలపాలైన లక్ష్మీనారాయణను స్థానికులు భవానీ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుండి రమేష్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ మృతిచెందగా మృతుని బంధువు వెంకట పద్మనాభ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

'అభివృద్ధిపై వైసిపి, టిడిపి శ్వేతపత్రం విడుదల చేయాలి'

ప్రజాశక్తి - కంచికచర్ల : మేము అభివద్ధి చేశామంటే... మేము అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకునే వైసిపి, టిడిపి నాయకులు ఇప్పటివరకు వారు చేసిన అభివద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసి రాబోయే ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్ళాలని బిఎస్‌పి ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ సూచించారు. కంచికచర్ల మండలం చెవిటికల్లులో బుధవారం మూడో రోజు ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని దళిత వాడలు, ముస్లిం ఏరియాలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి, వైసిపి హయాంలో దళితులు, ముస్లిం లు నివశించే ప్రాంతాలను అభివద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ముస్లిం స్మశాన వాటికకు వెళ్ళే దారిని అభివద్ధి చేయలేదని, దళితులు నివశించే ఏరియాలో కనీసం డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవటం పట్ల ఈ రెండు పార్టీల పాలకుల పట్ల ఏపాటి భాధ్యత ఉందో అర్ధం అవుతుందన్నారు.

3 నెలలుగా అందని రేషన్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో మూడు నెలల నుంచి ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అధికారులకు చెబితే వస్తుంది ఇదిగో అదిగో అని చెబుతున్నారు తప్ప రావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు నెలలు పెండింగ్ ఉన్న రేషన్ లబ్ధిదారులకు అందజేయాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలో ఎక్కడ ప్రజలకు రేషన్ అందకుండా ఉందో మండల అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల నాయకులు కటారపు గోపాల్ కోరారు. ప్రజలకు రేషన్ అందించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. 3 నెలలుగా రేషన్ అందలేదని తెలిసినా కనీస స్పందన కూడా కరువైంది. ఆపరేటర్లు, డీలర్లు సిండికేట్ అయ్యి బియ్యం అమ్ముకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

'రా.. కదలిరా' సభను జయప్రదం చేయాలి : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : గుడివాడలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రా కదలిరా సభను నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు పార్టీ కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పార్టీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాలుగున్నర రెండుగా వైసిపి అరాచక పాలనలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని సైకో పాలన ను రాష్ట్రం నుండి తరిమి కొట్టడానికి చంద్రబాబు నాయకత్వంలో గుడివాడలో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ద్వారా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు మద్దతు ఇవ్వాలని బుద్ధ ప్రసాద్ కోరారు. ప్రతి ఒక్కరూ జగన్ విధ్వంస పాలనపై ప్రభుత్వ వైఫల్యాలపై వైసిపీ నాయకులు చేస్తున్న అవినీతి పై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గుడివాడలో జరిగే సభ చంద్రబాబు కోసం జరుగుతున్న సభ కాదని మన కోసం జరుగుతున్న సభగా ప్రజలు గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి వెంకట రామకృష్ణ, ప్రసాద్ దాసరి రాజా, ఐపిసి కర్త కుమార్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్, మోపిదేవి జెడ్పిటిసి మెడ బలిమి మల్లికార్జునరావు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి ,నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, టిడిపి అవనిగడ్డ నాగాయలంక కోడూరు మోపిదేవి చల్లపల్లి ఘంటసాల మండలాల పార్టీ ఆ ధ్య క్షులు యా సం చిట్టి బాబు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, నడకుదురు జనార్దన్ రావు పాల్గొన్నారు

వైసిపి దుశ్చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే గుడివాడ సభ : తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరు మిల్లి రాధాకృష్ణ

రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న దశ్చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గురువారం గుడివాడలో నిర్వహిస్తున్న రా కదలిరా బహిరంగ సభకు ప్రజలందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరు మిల్లి రాధాకృష్ణ తెలిపారు. బుధవారం అవనగడ్డ లోని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ నివాసానికి విచ్చేసిన రాధాకృష్ణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు బాధితులే అన్నారు. పెరిగిన ధరలతో వైసిపి చేస్తున్న పనులతో రాష్ట్రంలో పేద బలహీన వర్గాల ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి బాధితుల ప్రయోజనాలు కాపాడే విధంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ను రాష్ట్రంలో వైసిపీ రహిత పాలన తీసుకొని రావాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారని అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బుద్ధ ప్రసాద్

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంసిద్ధం కావాలి : జెసి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ డిఆర్‌ఓ పెద్దిరోజాతో కలిసి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందు కోసం పోలీసు కవాతు మైదానాన్ని అన్ని విధాల సిద్ధం చేయాలన్నారు. జాతీయ పతాకం ఆవిష్కరణకు, పోలీసు గౌరవ వందనం, పోలీస్ బ్యాండ్, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు జిల్లా అధికారులు వారి కార్యాలయ సిబ్బంది పేర్లను ప్రతిపాదించి పంపాలన్నారు. పోలీసు కవాతు మైదానంలో సీటింగ్, షామియానా, ప్రోటోకాల్ ఏర్పాటు పక్కాగా చేయాలన్నారు.వేదికను సుందరంగా అలంకరించాల న్నారు. పాఠశాల విద్యార్థులచే జాతీయ సమైక్యతను, సమగ్రతను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను వివరించే విధంగా శకటాలను, ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల్లో పాల్గొంటున్న వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్‌డి ఎ ద్వామా పీడీలు పీఎస్ఆర్ ప్రసాద్, జి వి సూర్యనారాయణ, డీఈవో తాహేర సుల్తానా, డీఎస్‌ఓ పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి పాల్గొన్నారు.

ఐవిఎం సేవలు అభినందనీయం

దుస్తులు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : అర్హులైన నిరుపేదలు, ప్రతిభా వంతులైన విద్యార్థుల పరిస్థితులను తెలుసుకుని అభాగ్యులందరికీ సాయం చేయడంలో ఐవిఎం ఎల్లప్పుడూ ముందుంటుందని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. మండల పరిధిలోని పురిటి గడ్డ ఐవిఎం కార్యాలయంలో బుధవారం ఐవిఎం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ మండలాలకు చెందిన ప్రార్థనాస్థలాలకు ఏడు లక్షల రూపాయల విలువ గల ఎయిర్ కూలర్స్‌ను బుధవారం పంపిణీ చేశారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి మండలంలో గల 10, ఘంటసాల మండలానికి 5, మోపిదేవి మండలానికి 6, అవనిగడ్డ మండలానికి 7, నాగాయలంక మండలానికి 5, కోడూరు మండలంలోని 6 ప్రార్థనా మందిరాలకు, పమిడిముక్కల మండలానికి 4, బాపట్ల జిల్లా భట్టిప్రోలు, పెరవలి వంటి గ్రామాల్లోని అవసరత గల ప్రార్థనా మందిరాలకు మొత్తంగా 50 ఎయిర్ కూలర్స్‌ను అందించారు. రూ.50 వేలు విలువ గల నూతన దుస్తులను దైవ సేవకులకు చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవిఎం హోమ్ వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, విజయ, నియోజకవర్గంలోని దైవ సేవకులు పాల్గొన్నారు.

పంటలకు సాగునీరు విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు : అపరాల పైరుకు పురుగుమందుల పిచికారి చేయడానికి కూడా నీరు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడిన లక్ష్మణస్వామి తుఫాను కారణంగా వరి పైరు నీటమునగడంతో రెండో పంటగా మినుము, పెసర అదును దాటాక వేయడంతో పైరు మొక్కలు పీలగా బలహీనంగా రావడంతో దీనిని నిలువరించడానికి భూమి తడిపితే మొక్క వేపుగా, దఢంగా పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. చేను తడపాలనే ఆత్రుతతో రైతులు నీటి కోసం ఎదురుచూసి అలిసిపోయారన్నారు కనీసం ఉన్న పైరునైనా కాపాడుకోవాలంటే తగిన పద్ధతుల్లో మందులు పిచికారి చేయవలసి ఉందని దానికి కావలసిన నీరు అందుబాటులో లేక కిలోమీటర్ల దూరం నుండి నీటిని కూలీల ద్వారా మోపించి డ్రమ్ములు నింపుకొని మరుసటి రోజు మందు పిచికారి చేయవలసి వస్తుంది అన్నారు. ఈ పరిస్థితులను అధికారులు ప్రభుత్వం గమనించి తక్షణమే కాలువలకు నీటిని విడుదల చేయాలని లేనియెడల రైతులను కూడగట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సలీం రెడ్డియ్య పాల్గొన్నారు.

శభాష్...పోలీసులు

- రూ.10 లక్షల నగల బ్యాగ్ రెండు గంటల్లో రికవరీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ పోలీసులు ఓ కేసును రెండు గంటల్లో చేధించి శభాష్ అనిపించుకున్నారు. ఓ ప్రయాణికురాలు పోగొట్టుకున్న నగల బ్యాగును రికవరీ చేసి అభినందనలు అందుకున్నారు. వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం 17.30 గంటలకు తమిళనాడు చెన్నై అన్నానగర్‌కు చెందిన ఉష బాలచందర్ అనే మహిళ తన నగల బ్యాగ్‌ను పోగొట్టుకున్నట్లు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. తీర్థయాత్రల్లో భాగంగా 12 మందితో కలిసి విజయవాడ వచ్చి కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మధ్యాహ్నం 14.30 గంటల సమయంలో వన్‌టౌన్‌లోని శ్రీ కన్యకా పరమేశ్వర సత్రం నుండి బయలు దేరినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఆటోలో వన్‌టౌన్ తారాపేట వద్ద విజయవాడ రైల్వేస్టేషన్ 10వ నెంబరు ఫారం వైపు వచ్చింది. ఆటో దిగి రైలు సమయం అయిపోయిందన్న కంగారులో లగేజీలోని ఓ బ్యాగ్‌ను రోడ్డుపై మరిచిపోయి వెళ్లింది. ఆ బ్యాగ్‌లో డైమండ్ నెక్లెస్, ఒక జత డైమండ్ చెవి దిద్దులు, బంగారు జుమ్మకలు, బంగారం ఉంగరం, బంగారం బ్రాస్లెట్ ఉన్నాయి. వాటి విలువ మొత్తం సుమారు రూ.10 లక్షలు ఉంటుంది. ఫిర్యాదు అందుకున్న వెంటనే వన్‌టౌన్ సిఐ రావి సురేష్ రెడ్డి ఆధ్వర్యాన మహిళా ఎస్ఐ ప్రశాంతి తమ సిబ్బందితో అప్రమత్తమై విచారణ ప్రారంభించారు. కమాండ్ కంట్రోల్ సిసి కెమెరాల సహాయంతో రెండు గంటల వ్యవధిలో బ్యాగ్‌ను గుర్తించారు. అనంతరం నగలతో కూడిన బ్యాగ్‌ను బాధితురాలికి అప్పగించారు.

ఆటో, లారీ డ్రైవర్ల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లపై హిట్ అండ్ రన్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ స్థానిక సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. రణభేరి డ్రైవర్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 106/2 హిట్ అండ్ రన్ జీవో ని రద్దు చేయాలని కోరుతూ లారీ, కార్, ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి సుధాకర్, ఎం రవి, కే సురేష్, జి దుర్గాప్రసాద్. గుడ్లవల్లేరు ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు హర్షణీయం

- ఎస్‌సి సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ స్వరాజ్య మైదానంలో ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, స్మృతివనం ఏర్పాటు చేయడం హర్షణీయమని ఎస్‌సి సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఇండియన్ అంబేద్కరిస్ట్ డాక్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్ పేర్కొ న్నారు. అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుచేయాలని 2015లోనే విజ్ఞప్తి చేశామని తెలిపారు. విజయవాడ నగరంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటుకు కృషిచేసి 2005లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. ఎంతోకాలంగా అంబేద్కర్ భావజాలంతో పనిచేస్తున్న అంబేద్కర్ వాదులను, దళిత సంఘాల నాయకులను, ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగ సంఘాల నాయకులను స్మృతివనం ప్రారంభోత్స వానికి ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ పేరుతో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులను ఏర్పాటు చేసి ప్రదానం చేయాలని కోరారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడలు సంక్రాంతి పండుగ విరామం తరువాత బుధవారం ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో కబడ్డీ, వాలీబాల్ కే వి ఆర్ ఇండోర్ స్టేడియం లో షటిల్ బాడ్మింటన్ కేసరపల్లి పశుసంవర్ధక కళాశాలలో క్రికెట్ పురుషులు మహిళలకు జరిగాయి. కబడ్డీ పురుషుల విభాగం లో ముస్తాబాద జట్టు కేసరపల్లి జట్టు పై గెలుపొందింది. అలాగే సూరంపల్లి జట్టు పై పురుషోత్తపట్నం జట్టు గెలిచింది. మహిళల విభాగంలో కొత్తగూడెం జట్టు పై గొల్లనపల్లి పురుషోత్తపట్నం పై ముస్తాబాద వీరపనేనిగూడెం జట్టుపై గన్నవరం జట్టు గెలుపొందాయి. ఖో ఖో పురుషుల విభాగం లో కేసరపల్లి జట్టు ముస్తాబాద 1 జట్టు పై సూరంపల్లి జట్టు ముస్తాబాద 2 జట్టుపై బుద్ధవరం జట్టు గన్నవరం 2 జట్టుపై గెలిచాయి. మహిళల విభాగం లో కేసరపల్లి 1, వీరపనేనిగూడెం జట్టుపై, చిక్కవరం జట్టు కేసరపల్లి 2జట్టు పై గెలుపొందాయి. షటిల్ బాడ్మింటన్ పురుష ల విభాగంలో అజ్జంపూడి జట్టు గన్నవరం 4 పై గన్నవరం1, గన్నవరం 3 పై అజ్జంపూడి జట్టు గన్నవరం 2పై పురుషోత్తపట్నం జట్టు కేసరపల్లి 2 జట్టు పై గెలుపొందాయి.

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలములోని 17 గ్రామ సచివాలయాల పరిధిలోని వాలీ బాల్ జట్లకు అంగలూరు జిల్లా పరిషత్ హైస్కులు గ్రౌండ్స్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం యువతలో ఉత్తేజాన్ని నింపుటకు వారిలో దాగిఉన్న ఆటలను వెలికి తియ్యడానికి వారిని ప్రోత్సహించడానికి ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో దారపు శ్రీనివాస్ తెలిపారు. అంగలూరులో జరిగిన వాలీబాల్ పోటీల్లో ఎంపీపీ కొడాలి సురేష్ ఇన్ చార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. దిలీప్ కుమార్, మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, సచివాయల,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరంలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

గుడ్లవల్లేరు మండలంలో టాస్ వేస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నం నూతన సిఐగా సత్యనారాయణ

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నూతన సిఐగా ముత్యాల సత్యనారాయణ బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో సత్యనారాయణపురం సిఐగా చేసిన ఆయన ఎన్నికల విధులలో భాగంగా చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇబ్రహీంపట్నం బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు సిఐగా ఉన్న శ్రీను విజయవాడ కమిషనరేట్ పరిధికి బదిలీ అయ్యారు.

రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మాధురీ లావణ్య

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక ఏకలవ్య నగర్‌లో రూ.ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య తెలిపారు. ఈ సందర్భంలంగా బుధవారం రోడ్డు నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం మాధురి లావణ్య మాట్లాడుతూ డివిజన్లో ఉన్న రోడ్లన్ని సిసి రోడ్లుగా, బీటీ రోడ్లుగా మార్పు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్య ఇస్తున్నట్లు ఆమె వివరించారు. శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో 45వ డివిజన్‌ను చక్కగా అభివద్ధి చేస్తున్నట్లు మాధురి లావణ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

దుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకటరమణ కుటుంబసభ్యులతో కలిసి బుధవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

దుర్గమ్మ ఆలయానికి బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ప్రముఖ ద్విసహస్ర (సంస్కృతం, తెలుగు) అవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ బుధవారం శ్రీ అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

మాడుగుల నాగఫణి శర్మకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ వైదిక కమిటీ సభ్యులు

మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

సమ్మెలో కోటి సంతకాల సేకరణ

37వ రోజుకు అంగన్వాడీల సమ్మె

ర్యాలీ, ధర్నా, ఆటలతో నిరసన

విజయవాడలో సంతకాల సేకరణలో పాల్గొన్న సిఐటియు నాయకులు

మైలవరంలో మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న సమ్మెకు మద్దతుగా కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా సిఐటియు, దాని అనుబంధ రంగాల్లో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ జరుగుతుంది. స్థానిక 30వ డివిజన్ కె.ఎల్.రావు కాలనీ, బుడమేరు మధ్యకట్ట ప్రాంతంలో స్థానికుల నుండి సంతకాలు సేకరించారు. గవర్నర్‌పేటలోని ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ వద్ద ముఠా కార్మికులతో సంతకాల సేకరణ జరిగింది. పెద్ద ఎత్తున ముఠా కార్మికులు సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ... అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెల సాధన కోసం 37 రోజుల నుంచి ధర్నా చౌక్‌లో సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా మొండివైఖరి అనుసరిస్తుందని అన్నారు. తక్షణమే వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా ఆయా రంగాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. అన్ని రంగాల్లోని ఉద్యోగ, కార్మికుల వద్ద నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఇప్పటికయినా భేషజాలకు పోకుండా అంగన్‌వాడీల వేతనాలు పెంపు, గ్రాట్యూటీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎం సీతారాములు, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు, ముఠా వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు సిహెచ్ సరసింహులు, గురవయ్య, శ్రీను, జి వెంకటేశ్వరరావు, టీచర్స్ భారతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** ఎన్నికలకు ముందు తెలంగాణ కంటే అదనంగా అంగన్వాడీలకు ఎక్కువ శాతం ఇస్తానని నన్ను నమ్మండి అని ఊరురా చెప్పారని ఆ చెప్పిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డివి.కృష్ణ అన్నారు. అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు మైలవరంలో చేస్తున్న సమ్మె బుధవారం 37వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరాన్ని సందర్శించి డివి కృష్ణ మాట్లాడుతూ మాట తప్పం మడమ తిప్పం ఒకసారి అవకాశం ఇవ్వండి వైఎస్ఆర్ బిడ్డను నన్ను నమ్మండి అని జగన్ నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటను తప్పారని ఐదేళ్లకు ఒకసారి జీతాలు పెంచుతామనటం విడ్డూరంగా ఉందన్నారు. అంగన్వాడీలను చిన్నచూపు చూస్తే ఈ ప్రభుత్వానికి కూడా తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, మైలవరం జి.కొండూరు సిఐటియు మండల కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, కె.బాలకష్ణ, ఐలో నాయకులు రావూరి రమేష్ బాబు, అంగన్వాడి హెల్పర్స్ అండ్ యూనియన్ నాయకులు పుష్పకుమారి, మాణిక్యం, విజయలక్ష్మి నాలుగు మండలాల్లోని అంగన్వాడీలు, అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు. **పెనుగంచిప్రోలు :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జగనన్నకు చెబుదాం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో సిపి ఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వల్లభ దాస్ గురవయ్య మండల కమిటీ సభ్యులు ధారా నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. **వత్సవాయి :** ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం వత్సవాయి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీని ఆరుసార్లు చర్చలుగా పిలిచి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన పేరుతో అంగన్వాడీలను సమ్మె విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ అనిత, కౌలు రైతుల సంఘం మండల అధ్యక్షుడు కందుల జాను కోటయ్య, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె కొనసాగింది. అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి జిల్లా సిఐటియు కార్యదర్శి ఎ.కమల మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు తెలంగాణ కంటే అదనంగా అంగన్వాడీలకు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె రాము, అంగన్వాడి యూనియన్ నాయకులు టి.మధుకుమారి, అంజమ్మ, విశాలాక్షి, సువర్చల, రత్నకుమారి, లక్ష్మి, మేరి, లీల జానమ్మ, ఉమారాణి పాల్గొన్నారు. **తిరువూరు :** తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్షా శిబిరం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్దఎత్తున పాల్గొని ఆటల పోటీల ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన వ్యక్తం చేశారు. 125 మంది అంగన్వాడీలు మోకులాగే కార్యక్రమంలో పాల్గొని మమ్మల్ని చర్చలకు పిలిచి తెగేదాకా లాగ వద్దని ఈపోటీ ద్వారా ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. అనంతరం విజేతలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం కమిటీ ద్వారా బహుమతులు అందజేశారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్మాప్రయోగించినా, విధుల్లోకి చేరకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరించినా భయపడకుండా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను, ఆయాలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు నాయకులు ఆకుల రవి ప్రజా సంఘాల నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, ఎస్.కుమారి పి.తులసీరాణి, సిహెచ్.శ్రావణి, కూరపాటి వెంకటరత్నం, కడిమి పాపారావు, పిల్లల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో ధర్నా శిబిరం నుండి ర్యాలీగా బయలుదేరి ఐసిడిఎస్ కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకొని అంగన్వాడీ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నందిగామ ప్రాజెక్ట్ కార్యదర్శి కొల్లి సరళ, మహాలక్ష్మి, వెంకట్రావమ్మ, సుజాత, వేణు, పిచ్చయ్య, వనిత, వాసవి, పుల్లమ్మ, విజయ, ఖాచ్చయిని, మేరి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ కర్రీ వెంకటేశ్వరరావు చనుమోలు సైదులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో

పెనుగంచిప్రోలులో అంగన్వాడీలకు మద్దతుగా సంతకాల సేకరణ చేస్తున్న సిపిఎం నాయకులు

తిరువూరులో ఆటల ద్వారా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

37వ రోజుకు అంగన్వాడీల సమ్మె

అవనిగడ్డలో...

బంటుమిల్లిలో..

గుడ్లవల్లేరులో..

గుడివాడలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడి కార్యకర్తలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని ,గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కష్ణా కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి 37 వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సిఐటియు అనుబంధం సంఘాల అయిన ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. పోలినాయుడు, కష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె వి గోపాల్ రావు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, ఆనంద్ బెనర్జీ ,బిఎస్ఎన్ఎల్ యూనియన్ కోక రామ్మోహన్,ఎండి యూనస్, మహిళా సంఘం కార్యదర్శి కే సుజాత, ప్రజానాట్యమండలి అధ్యక్షురాలు సిహెచ్ విజయలక్ష్మి, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ ,ఎల్ఐసి యూనియన్ నాయకులు టీ. చంద్ర పాల్, మహమ్మద్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రజా హుస్సేన్, కప ఆటో యూనియన్ నాయకులు ప్రసాద్ , సి ఐ టి యు,నాయకులు బి సుబ్రమణ్యం, సిహెచ్ జయరావు, పెయింటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి శ్రీనివాస్, సంఘీ భావం తెలిపారు. ఈ సమ్మెలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ.రమాదేవి, సెక్టార్ అధ్యక్ష ,కార్యదర్శులు నాంచారమ్మ, పి.రెజీనా రాణి,సభ్యులు కే కె.లక్ష్మి ,సుజాత, సౌజన్య, విటలేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్య కర్తలు హెల్పర్లు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండి ఆదిశేషు సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నిర్మలజ్యోతి, ఏ నాగమణి, గాదె సుశీల, కె పాములమ్మ, కాశీ హంస, కె విజయరాణి, ఎం సుధారాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలో అంగన్‌వాడీలు నిర్వమిస్తున్న సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సిపి రెడ్డి సందర్శించి ప్రసంగించారు. మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల మొండి విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ధనశ్రీ, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని అంగలూరు గ్రామంలో అంగన్వాడీలు జగనన్నకు చెప్పుదాం కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణను బుధవారం చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ గ్రామ నాయకులు కె.నక్షత్రం, బి.శివనగలక్ష్మి ఎన్.తులసి, బి.భవాని, భాగ్యలక్ష్మి, రామాదేవి పాలోన్నారు. సిఐటియు మండల అధ్యక్షురాలు పిల్లి జయలక్ష్మి, గుడ్లవల్లేరు సెక్టార్ నాయకురాలు అమ్మాజీ, కౌతావరం నాయకురాలు విజయలక్ష్మి, దొక్కిపర్రు నాయకురాలు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** గుడివాడ ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదాల వెంకటేశ్వరరావు, సిహెచ్ రవి, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, బివి శ్రీనివాసు, గుడివాడ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు గీత, వాణి, వనజ, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కారుణ్య నియామకం కింద ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. బుధవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో 15 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ ఉత్తర్వు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగం పొందిన వారు బాధ్యతగా వ్యవహరిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా ఉండాలన్నారు. ఉద్యోగ నిర్వహణకు అవసరమైన నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించుకోవాలని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్ది రోజా, కలెక్టరేట్ ఏవో రాధిక పాల్గొన్నారు.

చందర్రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని కొత్త మాజేరుకు చెందిన సిపిఎం కార్యకర్త తమ్ము చంద్రావు మంగళ వారం మృతి చెందారు. ఆయనకు కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చంద్రావు పార్థివ దేహాన్ని బుధవారం సిపిఎం మండల కార్యదర్శి యద్దన పూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, వేముల నాగేశ్వరరావు, చెక్కా సుబ్బారావు, యార్లగడ్డ సోమయ్య సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు పార్థివ దేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ తిరుమల శెట్టి రామారావు, మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్ తలుపుల సుబ్బారావు, సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మి,, లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్ పర్సన్ అర్జా శివ శంకర్, ఎంపీటీసీ తమ్ము మనోజ్, వైసిపి నాయకులు బెల్లం హరిబాబు,గ్రామ రెవెన్యూ అధికారి పరసా కోటేశ్వరరావు, తదితరులు నివాళులర్పించారు.

పూర్వ విద్యార్థు ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 12వ తేదీన పూర్వ విద్యార్థుల(1994ు1997) డిగ్రీ విద్యనిభ్య సించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కాగా ఈ సమావేశంలో వీరితో పాటు పాల్గొన్న తోట వేణు స్నేహితుడికి రోడ్డు ప్రమాదం జరిగి ఇబ్బందుల్లో ఉన్న సంగతిని తెలుసుకున్న మిగిలిన స్నేహితులు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి అధ్యాపకులు కే సాంబిరెడ్డి రూ పదివేల రూపాయలు, మరో స్నేహితుడు హైదరాబాదుకు చెందిన అప్పికట్ల అప్పారావు రూ 25 వేల రూపాయలు మొత్తం 35వేల రూపాయలు వేణు రెండవ కుమార్తె జ్యోతికి చదువు నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మన సుబ్బారావు, యక్కటి సుబ్బారావు, అవనిగడ్డ కోటేశ్వరరావు, దోవారి శ్రీను వెంకటేశ్వరరావు, అర్జున్ రావు, బండ్రెడ్డి రవి తదితరులు వేణును పరామర్శించగా ఆర్థిక సహాయం అందజేసిన సాంబిరెడ్డి అప్పారావులకు వేణు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని బుధవారం కుటుంబ సమేతంగా హైకోర్టు న్యాయమూర్తి ఆకుల శేష సాయి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, ఆలయ పండితులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. మొదట ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకునగా, ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జస్టిస్ ఆకుల శేష సాయిని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రసాదాలను అందించారు.

అంబేద్కర్‌కు నివాళులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను సుందరంగా అలంకరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈనెల 19వ తేదీన విజయవాడ స్వరాజ్ మైదానంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందస్తుగా సామాజిక సమతా సంకల్పం పేరుతో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసీల్దారులు, ప్రజా ప్రతినిధులు, ఎస్.సీ. ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు, తదితర మండల స్థాయి అధికారులు, గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరమని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక 14, 36వ వార్డులలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 నిర్వహించి ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణి చేశారు. అనంతరం నాగవరపాడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సామాజిక సమతా సంకల్పంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు మండలి హనుమంతురావు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

గన్నవరం రైతుబజార్ అభివృద్ధికి చర్యలు

- ఎఎంసి చైర్మన్ తోట కరుణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని రైతు బజార్‌లో 20 లక్షల 30 వేల రూపాయలతో పలు అభివద్ధి పనులు చేపట్టనున్నట్లు ఏఎంసీ చైర్మన్ తోట కరుణ తెలిపారు. బుధవారం రైతు బజార్‌ను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. షాపుల నిర్వాహకుల లైసెన్సులను చూశారు. రైతు బజార్ మధ్యలో పనికిరాని వస్తువులను పారవేయడాన్ని గమనించిన అమె వెంటనే శుభ్రం చేయాలని ఎస్టేట్ సిబ్బందికి సూచించారు. పలువురు కూరగాయ రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలుదారులతో మాట్లాడి వారి నుంచి సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ సహకారంతో గన్నవరం నియోజకవర్గంలోని రైతు బజార్ల అభివద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంచేందుకు రైతు బజార్లు దోహదపడతాయని చెప్పారు. ముఖ్యంగా కూరగాయలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలకు అమ్ముకోవడానికి వీలుంటుందన్నారు. కూరగాయలు పండించే రైతుల అభ్యున్నతికి ఎమ్మెల్యే వంశీ తో పాటు ప్రభుత్వం సహకరి స్తుందని, తాను కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కార్యదర్శి కిషోర్, గన్నవరం రైతు బజార్ ఇన్చార్జి అధికారి చంద్రమోహన్, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య పాల్గొన్నారు.

రైతు బజార్లో కౌంటర్లను పరిశీలిస్తున్న కరుణ



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

నేడు గుడివాడలో 'రా... కదలి రా'

- హాజరుకానున్న చంద్రబాబునాయుడు
- మల్లాయిపాలెం సమీపంలో ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడలో గురువారం సాయంత్రం మూడు గంటలకు నిర్వహించనున్న 'రా... కదలి రా' సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొనే సభకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం పలువురు టిడిపి నాయకులు పరిశీలించారు. మల్లాయిపాలెం సమీపంలోని అలంకృత ఫంక్షన్ హాల్ సమీపంలో టిడిపి ఇన్‌ఛార్జి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ కొడాలి నాని ఓటమి, భారీ మెజార్టీతో వెనిగండ్ల రాము గెలుపు ఈ సభతో నిర్ధారణ అవుతుందని పేర్కొన్నారు. షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వడంతో జగన్ వెన్నులో వణుకు మొదలైందన్నారు. చెల్లెలి చేతిలో జగన్ పార్టీ బలి అవడమే కాకుండా 2029లో కనుమరుగవుతుందన్నారు. జగనన్న వదిలిన బాణం రివర్స్‌లో ఆయనకే తగులుతుందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మాట్లాడుతూ అస్తవ్యస్త జగన్ పాలనను ప్రజలందరూ ఛీకొడుతున్నారన్నారు. అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలందరూ కదిలి రా సభకు వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి తదితరులు పాల్గొన్నారు. **గూడూరు:** మండల టిడిపి కార్యాలయంలో బుధవారం 'రా కదిలి రా సభకు జన సమీకరణ కోసం కేశినేని చిన్ని ఆధ్వర్యంలో కాగిత కృష్ణప్రసాద్ నాయకత్వంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు గుడివాడలో జరిగే రా కదిలి రా సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి చంద్రబాబు నాయుడు కి మద్దతు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు పోతన లక్ష్మీ నరసింహస్వామి,గోపి నాగబాబు, ఎన్ ఏ బేగ్, అన్నం హరి రామకష్ణ, గొరిపర్తి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లనపల్లి-బీబీగూడెం రహదారి గోతులమయం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని గొల్లనపల్లి బీబీ గూడెం పంచాయతీల మార్గంలో అడుగడుగునా గోతులే దర్శనమిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వాహన దారులకు ఇబ్బందులు తప్పడంలేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులు పలుచోట్ల గోతులతో దారుణంగా

తయారయ్యాయి. రోడ్లను పట్టిం చుకునే నాథుడే కరువయ్యారని జనాలు విమర్శించారు. తారు రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గోతులను సైతం పూడ్చలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపిస్తున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రిపూట ఈ గోతుల వద్ద ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. గోతుల వద్ద వాహనాలు ఎదురైతే తప్పుకోవడానికి వీలు కావడంలేదు. బిబి గూడెం వద్ద రోడ్డు దారుణంగా తయా రైంది. రెండు అడుగుల నూతన గోతులు ఏర్పడడంతో వాటిలో పడి రోజూ ప్రమాదాల గురవుతున్నారు. గ్రామం బయట చెరువు పక్కనే రోడ్డుపై పెద్ద గోతులు పడ్డాయి. ఈ రోడ్డు విస్తరణకు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేసిన పరిస్థితి ఉంది. సంబంధిత అధికారులు స్పందించి గోతులు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పటిష్ఠ ఏర్పాట్లు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలో ఈ నెల 19వ తేదీన జరగనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గతంలో ఎన్నడూ లేని రీతిలో ఒక మహోజ్వల ఘట్టంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. బహిరంగ సభ నిర్వహించే ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, విగ్రహాన్ని ఆవిష్కరించనున్న స్వరాజ్య మైదానం ప్రాంగణాలను జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. గ్యాలరీల ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేకంగా అక్కడ జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, అవసరమైన మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. రాకపోకలను సూచించే బోర్డులు, ప్రవేశ ద్వారం వద్ద రక్షణ చర్యలు, మంచినీరు, సౌండ్ సిస్టం, వేదిక ముందు ఖాళీ స్థలం, ప్రసార మాధ్యమాల ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ ప్రముఖులకు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతున్న అంబేద్కర్ వాదులకు వేర్వేరుగా కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వేదికకు దూరంగా ఉన్న వారు కూడా కార్యక్రమాన్ని వీక్షించేలా ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం పరిశీలన

అనంతరం విగ్రహావిష్కరణ ప్రాంగణంలో వివిధ స్థాయిల్లో జరుగుతున్న పనులను పరిశీలించి పనులు వేగంగా పూర్తయ్యేందుకు అవసరమైన సూచనలు చేశారు. బహిరంగ సభ అనంతరం ముఖ్యమంత్రి విగ్రహావిష్కరణకు రానున్న దృష్ట్యా ప్రజల రద్దీ, భద్రతా చర్యలు, సాధారణ పౌరులకు అసౌకర్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురామ్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై దృష్టి పెట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి–కలెక్టరేట్ (కృష్ణా)

రోజువారి విధులతో పాటు ఎన్నికల సంబంధిత పనులపై దష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వివిధ నియోజకవర్గాల ఈఆర్వో లకు సూచించారు. జిల్లా కలెక్టర్ బుధవారం వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఫోటో ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమం పై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటర్ల సంక్షిప్త సవరణ 2024 షెడ్యూల్ ప్రకారం ఈనెల 22వ తేదీ నాటికి తుది జాబితాల ప్రచురణకు సంబంధించి డేటా బేస్ సేకరణపై ఈఆర్వోలతో నియోజకవర్గాల వారి తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ఆరా తీశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వివిధ నియోజకవర్గాల్లో జనాభా, జనాభా పెరుగుదల రేటు ఆధారంగా ఈసీ నిర్దేశించిన ఫార్ములా ప్రకారం పెరిగిన జనాభా ఆధారంగా స్త్రీ- పురుష ఓటర్ల నిష్పత్తి,(జి. పి. రేషియో) బట్టి ఓటర్ల జాబితా ఖచ్చితత్వం ఆధారపడి ఉంటుందనీ సూచించారు. కాబట్టి వివిధ నియోజకవర్గాల్లో ఈపీ రేషియో, జిపి రేషియోలో ఎక్కువగా తేడాలు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వెరిఫికేషన్ పై కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలన్నింటిలో తగినంత ఫర్నిచర్ , రాంపులు, టాయిలెట్స్, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు ఉండాలన్నారు. కలెక్టరేట్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన నమూనా పోలింగ్ కేంద్రం లో ఏర్పర్చిన సదుపాయాలు అన్ని కేంద్రాల్లో ఉండేలా చూడాలన్నారు.ఓటర్ల తుది జాబితాల ప్రచురణ అనంతరం ఎన్నికల ముందస్తు చర్యల కార్యక్రమం మొదలు కానున్నందున, నిర్దేశిత సమయంలోగా తీసుకోవలసిన చర్యలపై చెక్ లిస్ట్ ఇప్పటికే ఈఆర్వోలకు పంపడం జరిగిందని అన్నారు. దీనితోపాటు రిటర్నింగ్ అధికారుల మాన్యువల్ క్షుణ్ణంగా చదివి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈనెల 19వ తేదీన ఉదయం 11 గంటలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సమీక్ష ఉంటుందన్నారు పోలింగ్ విధుల కోసం ఉద్యోగుల డేటాబేస్ సిద్ధం చేయడం, రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణ అంశాలపై సమీక్షిస్తారన్నారు.జూమ్ కాన్ఫరెన్స్లో డిఆర్ఓ పెద్ది రోజా, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్వోలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

రబీలో తగ్గిన మినుము సాగు

నుంచి నాలుగు క్వింటాళ్లకు దిగుబడులు పడిపోతాయని రైతులు చెబుతున్నారు.

కౌలు రైతులపై ప్రభావం

మినుము పండే భూముల్లో అత్యధికంగా ఎకరాకు 22 బస్తాల (75 కిలోల బస్తా) నుంచి అత్యల్పంగా 19 బస్తాల ధాన్యం కౌలు రైతులు భూయజమానికి చెల్లించాలి. కౌలు చెల్లింపుతో పాటు ఎకరాకు మరో 33 వేలు పెట్టుబడి పెడతారు. ఎకరాకు 30 బస్తాల దిగుబడి వస్తే భూయజమానికి చెల్లించగా కేవలం కౌలు రైతుకు ఎకరాకు పది బస్తాలు మాత్రమే మిగులుతుంది. పెట్టుబడి ఖర్చుల్లో సగం 16,520 మాత్రమే చేతికి వస్తుంది. వరిగడ్డి విక్రయించడం ద్వారా మరో ఐదు నుంచి ఆరు వేలు ఆదాయం వస్తుంది. వరి ఉత్పత్తుల ద్వారా కౌలు చెల్లించగా ఎకరానికి రూ.22, 500 మాత్రమే కౌలు రైతు చేతికి వస్తుంది. మినుము దిగుబడులుపైన మొదటి పంటలో మిగిలిన పెట్టుబడి ఖర్చులు, రెండో పంటకు పెట్టిన ఖర్చులు మొత్తం ఎకరాకు రూ.27 వేలు మినుము పంట ద్వారా కౌలు రైతులకు ఆదాయం వస్తేనే అప్పుల భారిన పడకుండా గట్టెక్కుతారు. ఎకరాకు సగటున నాలుగు బస్తాలుపైగా దిగుబడులు వచ్చి, బస్తాకు రూ.7,500కు పైగా ధర ఉంటే కౌలు రైతులకు రూ.30 వేల వరకు చేతికి వస్తాయి. ఆరుగాలం కష్టపడిన కౌలు రైతులకు ఎకరాకు మూడు వేలు మిగిలే పరిస్థితి లేదు. అయితే ఈ ఏడాది పంట సాగు ఆలస్యం అవ్వడంతో దిగుబడులు తగ్గిపోతాయని, పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని కౌలు రైతులు వాపోతున్నారు.

తిరుగు ప్రయాణం

ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు పొగమంచు కూడా వాహనాల రాకపోకలపై ప్రభావం చూపుతుంది. మండలంలోని కీసర, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్దకు ఒక్కసారిగా వందలాది కార్లు రావడంతో వాహనాలు బారులు తీరాయి. టోల్‌గేట్లు వద్ద కిల్లోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. కార్లు రద్దీ పెరగటంతో ఆంధ్రా సరిహద్దు గరికపాడు వరకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. టోల్‌గేట్లు వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సంక్షేమ పథకాలపై శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండల అభివద్ధికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఎంపీపీ కొడాలి సురేష్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జిపిడిపి శిక్షణా తరగతులు ప్రారంభించారు.జిల్లా శిక్షణ అధికారి అబ్బ దాసరి ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఎలా సద్వినియోగం చేయాలో వివరించారు. ఎంపీడీవో దారపు శ్రీనివాస్, ఇఒపిఆర్పి దిలీప్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం పాటించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ప్రతి ఒక్కరూ సామాజిక న్యాయం పాటించాలని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం సామాజిక న్యాయ డా ,, బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం కోసం పాటుపడితే ఇలా పేరు స్థిర స్థాయిగా నిలిసిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొడాలి సురేష్, ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, మండల పరిషత్ అభివద్ధి అధికారి, విస్తరణాధి కారి గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దావా సమను
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 74/2019

బిట్వీన్:
శ్రీమతి దొంతు హైమావతి .... వాది
మరియు
శ్రీ సోమవరపు నాగేంద్రబాబు ... ప్రతివాది

ప్రతివాది :
శ్రీ సోమవరపు నాగేంద్రబాబు, తండ్రి : చలపతి, హిందువు 48 సంాలు, వెటర్నరీ అసిస్టెంట్, వెటర్నరీ హాస్పిటల్, వుయ్యూరు టౌన్, వుయ్యూరు మండలం, కృష్ణాజిల్లా. వుయ్యూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు పరిధి.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తం పలుమార్లు కోర్టు ద్వారాయున్నూ, రిజిష్టర్డ్ పోస్టు ద్వారాయున్నూ వాయిదాలు తెలియ పరుస్తూ సమనులు పంపినను, మీకు అమలు కానందున, ప్రత్యామ్నాయ మార్గము ద్వారా దావా సమను జారీ చేయవలసినదిగా కోరుతూ పిటీషన్ దాఖలు చేయగా కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ప్రత్యామ్నాయ పద్ధతిలో అనగా పత్రిక ముఖంగా మీకు దావా సమను జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు ఎదుట ది. 30-01-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు వాయిదా వుండి వున్నందున, సదరు తేదీన కోర్టువారి యెదుట మీరుగాని, మీ తరపున న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు తెలియజేసుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా పర్యవసానం తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టువారి అనుమతితో ప్రచురించడమైనది.)

తిరువూరు.
ది.13-01-2024 ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాసరావు, ఎం.ఏ., బి.ఎల్.
న్యాయవాది,
శాంతినగర్, తిరువూరు నగర పంచాయతీ,
ఎన్టీఆర్‌జిల్లా, ఆంధ్రప్రదేశ్.
సెల్ : 98852 92197.

KONDAPALLI MUNICIPALITY
KONDAPALLI
Tender Notice No. /2023-E1 **Dt.17-01-2024**
e-Procurement Tender Notice

1.	No. of Works	2 No.
2.	Total Value of Works	Rs.10000000-00
3.	Bid Document Download Starting Date	18-01-2024 at 11:00 AM
4.	Bid Document Download End Date	22-01-2024 at 03:00 PM
5.	Last Date & Time for receipt of bids	22-01-2024 at 03:30 PM
6.	Bid Opening Date	22-01-2024 at 03:30 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY, KONDAPALLI.

రేపటి నుంచి కులగణన సర్వే ప్రారంభం : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జనవరి 19 వ తేదీ నుంచి ప్రభుత్వం ప్రస్తుతం చేపడుతున్న 'కుల గణన' కేవలం సర్వే మాత్రమేనని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు తెలిపారు. బుధవారం ఆయన కలెక్టరేట్ బంగ్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అధికారులు, సర్పంచులు, జడ్పీటీసీ సభ్యులు తదితరులతో అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సామాజిక వర్గాల జనాభాను తెలుసుకొనే లక్ష్యంతో ఈనెల 19 వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కులగణన సర్వే జరుగుతుందని, దీనికి అధికార యంత్రాంగం సిద్ధం కావాలని ఆదేశించారు. ప్రజల సామాజిక స్థితిగతులను తెలుసుకోవడం కోసం కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కులగణన గురించి ముందుగానే వలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి, లేనిపోని అపోహలను తొలగించాలని సూచించారు. సర్వేలో కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలనే నమోదు చేయాలని, వాటికి సంబంధించిన ధవప్రతాలను అడగనవసరం లేదని స్పష్టం చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్నవారికి, ఎవరి కులం వారికే నమోదు చేయాలన్నారు. ఎవరైనా కులం పేరు

చెప్పడానికి ఇష్టపడకపోతే, వారిని ఎట్టి పరిస్థితుల్లో చెప్పాలని బలవంతం చేయవద్దని, ఈ సర్వే స్వచ్ఛందమేనని కలెక్టర్ పి. రాజాబాబు స్పష్టం చేశారు. సేకరించిన సమాచారం ప్రభుత్వం వద్ద భద్రంగా ఉంటుందని, దీనిని ఏ ప్రయివేటు సంస్థకు, వ్యక్తులకు వెల్లడించడం జరగదని ఆయన చెప్పారు. కుల గణనలో భాగంగా జనవరి 19వ తేదీ నుండి జనవరి 28వ తేదీ వరుకు 10 రోజుల పాటు మొబైల్ యాప్ ద్వారా డోర్ టూ డోర్ సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సోషల్ వెల్ఫేర్ డిడి షేక్ షాహిద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ముదునూరు పీఏసీఎస్ పరిధిలో మృతిచెందిన సభ్యుల కుటుంబాలకు రూ.20వేల ఆర్థిక సాయం చైర్పర్సన్ పాలడుగు సత్యనారాయణ బుధవారం అందజేశారు. సంఘ సభ్యులు తోళ్లమడుగు రామకష్ణ, సత్తినపల్లి నాగేశ్వరరావు ఇటీవల మరణించగా సంఘం నిధుల నుంచి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మరణించిన సభ్యుల కుటుంబాలకు సంఘం నుంచి ఆర్థిక సాయం అందజేయడం ద్వారా వారిని ఆదుకోవాలన్నది సంఘం ఉద్దేశమన్నారు. సీఈఓ తుమ్మల శ్రీనివాసరావు, సభ్యులు దాసేరవికుమార్, మాధు ప్రభాకరరావు, డైరెక్టర్ పాతా ళ్లపల్లి ఆంజనేయ రాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి హైదరాబాద్కు చెందిన పి.వేణు గోపాల రాజు దంపతులు వారి కుమారుడు లక్ష్మి రోషన్ వర్మ పేరు మీద శ్రీ స్వామివారి శాశ్వత అన్నదానం పథకమునకు 1,00,116 రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని బుధవారం దేవస్థానం ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణకి అన్నదాన సత్రంలో అందజేశారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో అధికారులు సత్కరించి స్వామివారి శేష వస్త్రం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విరాళం అందజేస్తున్న దృశ్యం

అంబేద్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

అవనిగడ్డలో మాట్లాడుతున్న రమేష్‌బాబు

పమిడిముక్కలలో మాట్లాడుతున్న కైలే

పెడనలో మాట్లాడుతున్న ఉప్పాల రాము

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవానికి జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు కోరారు. సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కృష్ణాజిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ (పాత లక్ష్మీ టాకీస్ సెంటర్) లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పలువురు అధికారులు, దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షేక్ షాహిద్ బాబు మీడియా ను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదానంలో 20 ఎకరాల విస్తీర్ణంలో 400 కోట్ల రూపాయలతో 125 అడుగుల ఎత్తు ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారన్నారు. విగ్రహంతో పాటు 3,000 మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్ గ్రీనరి ఏర్పాటు చేసి అద్భుతమైన కళాఖండంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దిందన్నారు. గురువారం (18వ తేదీన) జిల్లా కేంద్రమైన మచిలీపట్నం కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ (డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి) వరకు మారతాన్ పరుగు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తామని మద్దతు తెలుపుతూ భారత రాజ్యాంగంలోని ఉపోద్ఘాతంతో ప్రతిజ్ఞ చేస్తూ జిల్లాలో 27,432 మంది ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జాయింట్ ఆక్షన్ కమిటీ ఛైర్మెన్, రా ష్ట్ర క్రిస్టియానిటీ మైనార్టీ కార్పొరేషన్ సభ్యుడు జక్కుల ఆనందబాబు, దళిత నాయకులు బూరుగు రామారావు, శీనయ్య, గుమ్మడి విద్యా సాగర్, అరిసె శ్రీహరి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన** : ఈ నెల 19వ తేదీన విజయవాడలో ప్రారంభించనున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు నియోజకవర్గ ప్రజలందరూ తరలిరావాలని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పార్టీ అభిమానులు కార్యకర్తలు పలు సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి తప్పక కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం నాగ కుమారి, కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : విజయవాడ నడిబొడ్డులో రూ 400 కోట్లతో ప్రభుత్వం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నియోజకవర్గ నలు మూలల నుండి ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విజయవాడ నడిబొడ్డులో 400 కోట్ల వ్యయంతో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆయన పేద బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాలను వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసేందుకు కషి చేశారని, ఆయన బాటలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేదల కోసం పరితపిస్తూ వారి సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నారన్నారు. అందులో భాగంగానే స్ఫూర్తిదాత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ స్వరాజ మైదానంలో ఏర్పాటు చేయటం ముఖ్యమంత్రికి బలహీన వర్గాల పట్ల ఆయన అంకిత భావం తెలియచేస్తుందన్నారు. నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో 80 శాతం మంది పేదలకు మేలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పార్టీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి గాజుల జయ గోపాల పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : విజయవాడ నగర నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో 125 అడుగుల విగ్రహాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం నిర్మించి ప్రారంభించబోతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోడూరు మండలం నుంచి ప్రజలు భారీగా తరలిరావాలని కష్ణాజిల్లా ఎస్సీ సెల్ నాయకులు గుర్రం బసవయ్య అన్నారు. ఈ సందర్భంగా కోడూరులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గుర్రం బసవయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిసే మాధవరావు, యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, వెన్నా ప్రసాద్, బడే హేమ గంగాధర్, కడవకొల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : విలువలతో కూడిన రాజ్యాంగం రచించిన బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం పమిడిముక్కల ఎండిఒ కార్యాల యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ భారతీయులంతా గుర్తించుకోవలసిన వ్యక్తి అంబేద్కర్ అని, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈనెల 19వ తేదీన విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా కార్యాక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, మండల అభివద్ధి అధికారి ఇన్చార్జి కొండేటి వెంకటేశ్వరరావు, మండల తాసిల్దార్ రాజ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సభ్యురాలు వెంకటరమణకుమారి, మైనేని కోటేశ్వరావు, పాతూరి చంద్రపాల్, కురువిందపల్లి వంశీ, మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి** : బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్ , ,సర్పంచులు గోళ్ళ సోమేశ్వరరావు, పాతూరి రమేష్, నాగ దేశి సుబ్రహ్మణ్యం, సచివాలయ మండల అధ్యక్షుడు జాజుల చిన్నారి , పిఎసిఎస్ అధ్యక్షులు తుమ్మల కోటేశ్వరరావు, ఎంపీడీ ఓ టి సీతామహాలక్ష్మి ,తాసిల్దార్ వి నాగభూషణం పాల్గొన్నారు .

పాఠశాలలకు సెలవులు పొడిగింపు : డిఇఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యా కమిషనర్ సురేష్ కుమార్ ఉత్తర్వులననుసరించి కష్ణా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు మరొక రెండు రోజులపాటు సంక్రాంతి సెలవులను పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి తాహెరా సుల్తానా బుధవారం ప్రకటనలో తెలిపారు. కాబట్టి ఈ విషయాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలలు గమనించి ఈ నెల 22న అనగా సోమవారం నుండి పున:ప్రారంభించాలని సూచించారు.

షర్మిల నియామకంపట్ల హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిలనీ నియమించడం పట్ల అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అందే శ్రీరామ్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొచ్చేందుకు షర్మిల నాయకత్వం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పార్టీ నుండి బయటకు వెళ్లిన నాయకులంతా తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి ఒక్కొక్కరుగా రావడం మొదలైందని, ఏఐసీసీ అధ్యక్షులు కార్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలు తీసుకున్న నిర్ణయం ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి పుంజుకుంటుందన్నారు. షర్మిలా నియామకంపట్ల ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, మైనార్టీసీ నాయకులు మహమ్మద్ గౌస్, పార్టీ నాయకులు నరహరిశెట్టి లక్ష్మీనారాయణ, ఆది రామ్మోహన్రావు, తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** : వైయస్ షర్మిలాను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా నియమించిన సందర్భంగా బుధవారం మచిలీపట్నం 27వ డివిజన్ చింతగుంటపాలెం లోని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు పింజల కోట మల్లయ్య స్మారక స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ మతిన్, 27వ డివిజన్ ఇంచార్జ్ పేరు శెట్టి నాగరాజు, కోకా ఫణి భూషణ్, నల్లబోలు కుమారి, కొడమంచలి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అన్నదానం నిర్వహించడం అభినందనీయం : కొడాలి నాని

ప్రజాశక్తి-గుడివాడ : అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. బుధవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రామాలయం వద్ద భారీ అన్నసమారధనను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 79సంవత్సరాలుగా ధనుర్మాస మహెూత్సవ కార్యక్రమాలను నెల రోజుల పాటు వైభవంగా నిర్వహించిన్న కమిటి సభ్యులను అభినందించారు. శాంతి నిమిత్తం అన్నదాన సుమారు 10వేల మందికి అందిచడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఉత్సవ కమిటీ కన్వీనర్ డొక్కు రామచంద్రరావు (రాంబాబు), దారపురెడ్డి వెంకన్న, వైసిపి నాయకులు పంచకర్ల వెంకట్, సయ్యద్ గఫార్ పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కోడూరు మండలం హంసలదీవి గ్రామంలో సీయోను ప్రార్థన మందిరం నిర్మాణానికి శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు రూ 7వేల విరాళం అందజేశారు. అవనిగడ్డ లోని సంస్థ కార్యాలయం వద్ద చర్చ్ పాస్టర్ మోషేకి ఈ విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం దాని యేలు, న్యాయవాది దామెర్ల నాగరాజు, పుట్టి కృష్ణుడు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ రాళ్ల అందజేత : నాగాయలంక మండలంలోని గణిపేశ్వరం గ్రామంలో దళితవాడ స్మశానం చుట్టూ సర్వే నిమిత్తం తోట శ్యామ్ కిషోర్ నాయుడు సహకారంతో 15 వేల విలువగల ఫెన్సింగ్ రాళ్ళను అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట నరసింహ నాయుడు, గ్రామ పెద్దలు మైకేలు, గుంటూరు సురేష్, పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

ఆలిండియా అంతర్ వర్సిటీ తైక్వాండో పోటీల్లో

డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ వర్సిటీ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో నగరంలోని డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ యూనివర్శిటీ విద్యార్థిని ఎల్.టి. భువనేశ్వరి కాంస్య పతకం సాధించిందని యూనివర్శిటీ స్పోర్ట్సు బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఇ.త్రిమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమంలో భువనేశ్వరిని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ కె.బాబ్జి, రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాధికారెడ్డి అభినందించారు. ఈ నెల 9వ తేదీ నుండి 12 వరకు రాజస్థాన్‌లోని జబర్‌మాల్ యూని వర్శిటీలో ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా తైక్వాండో పోటీలు జరిగాయని ఇందులో వైఎస్‌ఆర్ వర్శిటీ విద్యార్థి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు.

మ్యూచువల్ ఫండ్ నూతన స్కీం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఓల్డ్ బ్రిడ్జ్ మ్యూచువల్ ఫండ్ తొలిసారిగా ఎన్‌ఎఫ్‌వోను స్కీమ్‌ను తీసుకువచ్చినట్లు ఓల్డ్ బ్రిడ్జ్ నిర్వాహకులు కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ పథకం వివిధ కంపెనీలలో పెట్టుబడిదారులు ఏవిధంగా పాల్గొనాలో తెలియ చేస్తుందన్నారు. అంతేకాకుండా కంపెనీల వృద్ధి సామర్థ్యం కూడా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎన్‌ఎఫ్‌వో ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఉంటుందని సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రతి ఒక్కరూ తెలుసుకోవచ్చని తెలిపారు. వివరాలకు ఓల్డ్ బ్రిడ్స్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

న్యాయం చేయాలని ఇంజినీరింగ్ కార్మికుల వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మున్సిపల్ పారిశుధ్య ఇంజినీరింగ్ విభాగ కార్మికులు తమ జీతాల అమల్లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కొండపల్లి మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వర్లుకు సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. వాటర్, కరెంట్, వెల్డింగ్, కంప్యూటర్ ఆపరేటర్లకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ జీతాలు అమలు చేయాలని మహేష్ కోరారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 27 మంది ఇంజినీరింగ్ కార్మికులు పనిచేస్తున్నారని నైపుణ్యం కలిగిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకీ, ఇంజినీరింగ్ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. 16 రోజుల సమ్మెలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వినతిపత్రం అందజేసినట్లు కార్మికులు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ వర్కర్స్ సిఐటియు నాయకులు కుందేటి శ్రీనివాసరావు, కె.శివ రామకష్ణ, మనోజ్ కుమార్, రెంటపల్లి శ్రీను, వేముల శ్రీను, డి.రాజు , అప్పలరాజు, మేడా రవి, శ్రీరామ వెంకయ్య, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు. టెక్నికల్ వర్క్ అనుభవం, విద్యార్హత కలిగిన సర్టిఫికెట్ ఉన్న వారికి స్కిల్డ్ సెమిస్కిల్డ్ జీతాలు అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

లో బ్రిడ్జిలో పైపులైన్ పగిలి

తాగునీరు వృథా

-పట్టించుకోని నగర పాలకులు -ప్రమాదాల బారిన పాదచారులు, వాహనదారులు

చెరువును తలపిస్తున్న లోబ్రిడ్జి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గత కొంతకాలంగా వన్‌టౌన్‌కు వచ్చే ప్రధాన రహదారి అయిన లోబ్రిడ్జి వద్ద ప్రధాన పైపులైను పగిలిపోయి మంచినీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో లోబ్రిడ్జి అంతా రోడ్డు అంతా నీరు చేరిపోవటంతో పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వాహనదారులు కూడా నానా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. విషయంలోకి వెళ్తే లో బ్రిడ్జి నుంచి వన్‌టౌన్‌కు వచ్చే మార్గంలో రెండు నెలల క్రితం ప్రధాన పైనులైన్ పగిలిపోయింది. దీంతో సంబంధిత మంచినీటి విభాగం అధికారులు మరమ్మతులు చేసి దానిపై రాళ్ల అమర్చారు. అక్కడివరకూ బాగానే ఉన్నా దానికి ముందు సరిగ్గా లో బ్రిడ్జిలో ఒక సైడులో పైపులైన్ పగిలిపోయి సుమారు 20 రోజులకు పైగానే మంచినీరు వృథాగా పోతుంది. దీంతో ఆ ప్రాంతమంతా నీటితో చెరువులా మారిపోయింది. విద్యాధరపురం హెడ్ వాటర్ వర్క్స్ నుంచి వెళ్లే ఈ ప్రధాన పైపులైనులో బ్రిడ్జి మీదుగా కళాక్షేత్రం అటునుంచి తూర్పు నియోజకవర్గానికి మంచినీరు సరఫరా అవుతుంది. లోబ్రిడ్జిలో వేసిన పైపులైన్ చాలా పురాతనమైన పైపులైన్ కావటం, రైళ్ల ప్రయాణించే మార్గం కావటం ప్రభావం వల్లనో ప్రధాన పైపులైన్ నుంచి నీరు బయటకు వస్తున్నాయి. జనవరి 3 నుంచి 7వ తేదీ వరకూ దుర్గమ్మ మాలా విరమణకు, గిరిప్రదక్షిణకు రైల్వేస్టేషన్, బస్టాండ్ నుంచి కాలిబాటన అమ్మవారి గుడికి వచ్చిన భవానీలు నానా తంటాలు పడిన విషయం విధితమే.

మరమ్మతులు చేసినా వృథాగా పోతున్న నీరు

లో బ్రిడ్జిలో ఒక పక్క నుంచి బయటకు వస్తున్న నీరు

వన్‌టౌన్‌కు రావాలంటే లోబ్రిడ్జి ప్రధాన రహదారి

విజయవాడ వన్‌టౌన్ అంటేనే ప్రధాన వ్యాపార కూడలి. వన్‌టౌన్‌లో వస్త్రలత, బంగారు దుకాణాలు, కాళేశ్వరరావు కూరగాయల మార్కెట్‌లు ప్రసిద్ధి. అంతేగాక దుర్గమ్మ దేవాలయానికి రావాలన్నా ఇటునుంచి రావాల్సి ఉంటుంది. నిత్యం అనేక పనుల మీద వేలాదిమంది ప్రజలు వన్‌టౌన్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. వేలాది ఆటోలు బస్టాండ్, రైల్వేస్టేషన్‌కు తిరుగుతుంటాయి. ఇబ్రహీంపట్నం, విద్యాధరపురం, భవానీపురం మీదుగా తిరిగే ఆర్టీసీ సిటీ బస్సులు కూడా లోబ్రిడ్జి నుంచి ప్రయాణించాల్సి వుంటుంది. దీంతో లోబ్రిడ్జి ఒకవైపు రోడ్డు పూర్తిగా వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా తయారైంది. అమ్మవారి గుడికి వచ్చే పాదచారులు, మార్కెట్‌కు వచ్చే వ్యాపారస్తులు నానా అవస్థలకు గురవుతున్నామని వాపోతున్నారు. నీరు రోజుల తరబడి రోడ్డుపై నిలబడిపోవటంతో దుర్వాసన వస్తోందని చెబుతున్నారు. నిత్యం ఈ మార్గంలోనే మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇతర అధికారులు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు తదితరులు లో బ్రిడ్జి నుంచి ప్రయాణిస్తుంటారు. పైపులైన్ పగిలిపోయి మంచినీరు వృథాగా పోతున్నా రాజకీయ నాయకులు, సంబంధిత మంచినీటి విభాగానికి చెందిన నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోకపోవటంపై ప్రజలు, వాహనదారులు మండిపడుతున్నారు. ఈ విషయమై వాటర్ వర్క్స్ ఎఇ రాజేష్‌ను 'ప్రజాశక్తి' ఫోన్‌లో సంప్రదించగా విఎంసిలో వాటర్ వర్క్సుకు సంబంధించిన కార్మికులు కూడా సమ్మెలో ఉండటంతో పనులు చేయలేకపోయామని, త్వరలో లో బ్రిడ్జిలో పైపులైన్ పనులకు మరమ్మతులు చేపట్టి, ఇబ్బందులు తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యుకో బ్యాంకు మెయిన్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటైన యుకో బ్యాంక్ విజయవాడలోని ఏలూరు రోడ్డులోని ఆంజనేయస్వామి దేవస్థానం సమీపంలో శ్రీరమణ నిలయంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ విశాలమైన ప్రాంగణంలో ఖాతాదారులు, వినియోగదారులకు సులభంగా ఉంటుందని, ఈ ప్రధాన శాఖలో కస్టమర్ సేవా విభాగం, సరికొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చామని బ్యాంకు ప్రారంభం సందర్భంగా యుకో బ్యాంక్ హైదరాబాద్ జోనల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్.శ్రీకాంత్ తెలిపారు. లెనిన్ సెంటర్ నుండి తమ బ్రాంచ్ కస్టమర్ల సౌలభ్యం కోసం ఈ విశాల ప్రాంగణంలోకి తరలించడం పట్లం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన యుకో బ్యాంక్ హైదరాబాద్ జోన్ డిప్యూటీ జోనల్ హెడ్ మోతీలాల్ మాట్లాడుతూ కస్టమర్ల బ్యాంకింగ్ అవసరాలకనుగుణంగా పూర్తిగా అప్‌గ్రేడ్ చేసినట్లు చెప్పారు. గుంటూరు మెయిన్ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్ పరిమి, ఎపిఎస్‌సిఎస్ఎల్ మేనేజర్ నాగసుధ, రిటైల్ లోన్ హబ్ చీఫ్ మేనేజర్ మేధావి అతిథులుగా హాజరయ్యారు. అనేకమంది వినియోగదారులు, విశ్రాంత అధికారులు, అన్ని స్థానిక నగర శాఖల సిబ్బంది కొత్త ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

బ్యాంకు మెయిన్ బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న మేనేజర్ ఎన్.శ్రీకాంత్

చెస్ టోర్నీలో సుప్రీతకు ప్రథమ స్థానం

ముస్తాబాద చెస్ అకాడమీ ఘన సత్కారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ అకాడమి విద్యార్థిని ఉమెన్ ఫిడే మాస్టర్ పొట్లూరి సుప్రీత రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం సాధించినట్లు అకాడమి అధ్యక్షులు బి.రత్నారావు తెలిపారు. కానూరులోని ఇందిరా ఐకాన్ నందు పొట్లూరి సుప్రీతకు బుధవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ప్రథమ స్థానం సాధించడంతో పాటుగా రూ.14,500లు నగదు బహుమతి కూడా సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఇందిరా ఐకాన్ అధ్యక్షులు యలమంచిలి ప్రభు కిషోర్ ల్యాప్‌టాప్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఢిల్లీలో జరిగిన వరల్డ్ జూనియర్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో ఇంటర్నేషనల్ ఉమెన్ మాస్టర్ నార్మ్‌ను పొట్లూరి సుప్రీత సాధించినట్లు అకాడమి చీఫ్ కోచ్ వి.ఆర్.బొబ్బా తెలిపారు. 2025 నాటికి ఇంటర్నేషనల్ ఉమెఓన్ మాస్టర్ టైటిల్ సాధించే దిశగా సుప్రీత కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ కోచ్ వి.ఆర్.బోబ్బా, కోచ్ ఎం.తేజ సురేష్‌లు అభినందించారు.

సుప్రీతను సత్కరిస్తున్న అకాడమి అధ్యక్షులు

సామ్‌సంగ్ ఫ్యూచర్ ఫెస్ట్ ఆఫర్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ది ఫ్యూచర్ ఫెస్ట్ పేరుతో నూతన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు సామ్‌సంగ్ మార్కెటింగ్ హెడ్ ఎం.రాజేష్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని షోరూమ్‌లో నూతన ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియో క్యూ ఎల్ఇడి 4కె, 8కె, ఒఎల్ఇడి, క్యూఎల్ఇడి, క్రిస్టల్ 4కె, యుహెచ్‌డి టీవీలను పండుగల సందర్భంగా ఆవిష్కరించినట్లు తెలిపారు. వీటికి అత్యాధునిక ఫీచర్లు ఉండటంతో ఫ్యూచర్ ఫెస్ట్ పేరుతో విడుదల చేసినట్లు తెలిపారు. వీటిలో 55 అంగుళాలు అంతకంటే పెద్ద స్క్రీన్ కలిగిన టీవీలు ఉన్నాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉంటాయని అందుకే ఫ్యూచర్ ఫెస్ట్ పేరుతో ఉత్పత్తులను పరిచయం చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.